నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

ఆదివారం 12 నవంబర్ 2023 | SUNDAY, NOVEMBER 12, 2023 | VIKARABAD | పేజీలు : 12 PAGES


## రేపు మంత్రి కేటీఆర్ రాక

### కులకచర్లలో రోడ్‌షోకు హాజరు



పరిగి, నవంబర్ 11 : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఈ నెల 13వ తేదీన కులకచర్లకు రానున్నారు. పరిగి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి మహేశ్‌రెడ్డికి మద్దతుగా మధ్యాహ్నం 2 గంటలకు జరిగే రోడ్‌షోలో ఆయన చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి పాల్గొననున్నారు. అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి రోడ్‌షోను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి కోరారు.



మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు



మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బడంగ్‌పేటకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు

## చేరికల జోష్

- మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు
- ప్రగతి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై చేరికలు..
- తిరుగులేని శక్తిగా అవతరిస్తున్న గులాబీ పార్టీ
- అయోమయంలో ప్రతిపక్షాలు


లోపలి పేజీల్లో..




# పేదింట కల్యాణ కాంతులు

### 27,895 మందికి రూ.300 కోట్ల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ సాయం




- రూ.1,00,116 చొప్పున నగదు సాయం
- నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ
- ఆడబిడ్డ పెండ్లికి భరోసానిస్తున్న రాష్ట్ర సర్కార్ కానుక


సెంటర్ స్ప్రెడ్‌లో..


**కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో** పేదింట కల్యాణ కాంతులు విరజిమ్ముతున్నాయి. ఆడబిడ్డల పెండ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదన్న ఆలోచనతో సీఎం కేసీఆర్ మేనమామలా మారి ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఈ పథకాలతో పెండ్లి కష్టాలు తీరడమే కాకుండా బాల్య వివాహాలు కూడా గణనీయంగా తగ్గాయి. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద రాష్ట్ర సర్కార్ ఎంతోమంది ఆడబిడ్డల తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నది. ఒక్కో ఆడబిడ్డ వివాహానికి రూ.లక్షా116లను కానుకగా అందజేస్తున్నది. ఇప్పటివరకు జిల్లాలో 27,895 మంది లబ్ధిదారులకు రూ.300కోట్ల నగదు సాయమందించింది. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులను జమ చేస్తున్నది. –వికారాబాద్, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ)

# గులాబీ గుబాళింపు.. నీరాజనం..



చేవెళ్ల మండలం ఆలూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

- భారీ మెజార్టీే లక్ష్యంగా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు
- పల్లెలు, పట్టణాలను చుట్టేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థులు
- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఆశీర్వదించాలని విన్నపం
- బీఆర్‌ఎస్‌కు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటిస్తున్న సబ్బండ వర్ణాలు


లోపలి పేజీల్లో..


## జిల్లాలో ఓటర్ల సంఖ్య 9,60,376

పురుషులు 4,77,528 మంది, స్త్రీలు 4,82,808 మంది..

వికారాబాద్ (నమస్తే తెలంగాణ) నవంబర్ 11 : జిల్లాలో నియోజకవర్గాలవారీగా తుది ఓటర్ల జాబితాను కలెక్టర్ నారాయణరెడ్డి శనివారం విడుదల చేశారు. జిల్లాలో ఓటర్ల సంఖ్య 9,60,376 కి చేరింది. ఇందులో 4,77,528 మంది పురుషులు, 4,82,808 మంది మహిళలు ఉన్నారు. పరిగి నియోజకవర్గంలో 2,59,422 మంది ఓటర్లు ఉండగా.. 1,31,163 మంది పురుషులు, 1,28,250 మంది మహిళలు, 9 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో 2,28,253 మందిలో 1,13,919 మంది పురుషులు, 1,14,321 మంది మహిళలు, 13 మంది ట్రాన్స్‌జెండర్లు, తాండూరులో 2,36,076 మందిలో 1,15,143 మంది పురుషులు, 1,20,927 మంది మహిళలు, 6 మంది ట్రాన్స్‌జెండర్లు, కొడంగల్‌లో 2,36,625 మందిలో 1,17,303 మంది పురుషులు, 1,19,310 మంది మహిళలు, 12 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు.

